విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 25 సెప్టెంబరు 2025 | 8 పేజీలు

ప్రతి నీటిబొట్టు

కాపాడుకోవాలి

అధికారులకు కలెక్టర్ రాజాబాబు సూచన

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతి నీటిబొట్టు జిల్లా ప్రజలకు ఉపయోగపడేలా సరఫరా, నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఈ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వారిని ఆదేశించారు. నీటిపారుదల, ప్రాజెక్టుల అధికారులతో బుధవారం ప్రకాశం భవనములోని తన చాంబర్లో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని వివిధ తరహా జలాశయాలు, వాటి నిలువ సామర్థ్యం, ప్రస్తుతం నిల్వ ఉన్న నీళ్ల పరిమాణం, వాటి పరిధిలోని ఆయకట్టు వివరాలను ఇరిగేషన్ ఎస్.ఈ.వరలక్ష్మి కలెక్టరుకు వివరించారు. జిల్లాలోని ప్రధానమైన వెలిగొండ, గుండ్లకమ్మ ప్రాజెక్టుల నిర్మాణస్థితిగతులు, నిర్వహణ తీరును ప్రాజెక్టుల ఎస్.ఈ. అబూత్ అలీం తెలియజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలోని పరిస్థితుల దష్ట్యా నాగార్జునసాగర్ నీటిని, స్థానిక జలాశయాల్లోని నీటిని సమర్థంగా వినియోగించుకోవాల్సి ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించిన సేవలను ప్రత్యక్షంగా పర్యవేక్షించేలా కలెక్టరేట్లో ప్రత్యేకంగా శాశ్వత ప్రాతిపదికన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా నీటి వనరుల నిర్వహణను కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ' ప్రకాశం జిల్లా వాటర్ మేనేజ్మెంట్ సిస్టం ' పేరుతో ప్రత్యేకంగా ఒక యాప్ ను తయారు చేసి ఈ కేంద్రానికి అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ జలాశయాలను జియో కోఆర్డినేటర్స్ ఆధారంగా ఈ యాప్ తో అనుసంధానం చేయాలన్నారు. తద్వారా ఆయా నీటి వనరులలో నిల్వ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకుని జలవనరుల శాఖలో పనిచేసే ఉద్యోగులు, ముఖ్యంగా క్షేత్రస్థాయి సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ.బాల శంకరరావు, ఇరిగేషన్ , ప్రాజెక్టుల ఈ.ఈ.లు, డీ.ఈ.ఈ.లు, భూగర్భ నీటివనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వందనం పాల్గొన్నారు.

లిక్కర్ స్కాం..పచ్చ మీడియా కల్పన

వైసీపీ రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర -ఒంగోలు : రాష్ట్రంలో అసలు లిక్కర్ స్కాం జరగలేదని, అది కేవలం పచ్చ మీడియా సృష్టి అని, లిక్కర్ స్కాం పేరుతో వైసీపీ నేతలను కూటమి ప్రభుత్వం పలు ఆరోపణలు చేస్తూ అరెస్టులు చేయటం దుర్మార్గమని వైసిపి రాష్ట్ర నాయకులు వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒంగోలు విచ్చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగం వల్ల పేదలు వైద్య విద్యకు దూరమవుతారని, ప్రభుత్వ వైద్యం పేదలకు దక్కే పరిస్థితి లేదని ఆయన విమర్శించారు. జగన్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీని గ్రామీణ స్థాయినుండి బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు వైసిపి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో తమ ప్రభుత్వ హయం కాలములో దొంగలను పట్టుకున్నామని, నగదును రికవరీ చేశామని పేర్కొన్నారు. కావాలని కూటమి ప్రభుత్వం వైసీపీపై నిందలు వేస్తుందని ఆరోపించారు.

జనసేన ప్రశ్నించే పార్టీ

రాష్ట్ర మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర- ఒంగోలు : జనసేన పార్టీ అంటేనే ప్రశ్నించే పార్టీ అని రాష్ట్ర మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన ఓజి సినిమా ప్రీమియర్ షో బుధవారం రాత్రి కార్యకర్తలతో కలిసి తిలకించేందుకు బాలినేని ఒంగోలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలలో ఉన్న వ్యక్తులు పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా ప్రజల కోసం పని చేయాలన్నారు. జిల్లాలో ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడుతున్న తాను అండగా ఉంటానని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే వాళ్ల గొంతుక నేనై మిగతా 2 లో ...

అనిల్ రావిపూడి స్వగ్రామంలో

సంబరాలు

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రముఖ సినీ దర్శకులు అనిల్ రావిపూడి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా నేషనల్ ఫిలిం అవార్డు అందుకున్నారు. ప్రముఖ సినీ హీరో నందమూరి బాలకృష్ణతో నిర్మించిన భగవత్ కేసరి మూవీకి ఆయనకు అవార్డు వచ్చినది. యద్దనపూడి మండలంలో కనీసం బస్సు సౌకర్యం, సరయిన రహదారి కూడాలేని ఒక చిన్న చిన్న పల్లెటూరు చిలుకూరువారిపాలెం గ్రామంలో మధ్య తరగతి కుటుంబం, తల్లి అనంతలక్ష్మి, తండ్రి రావిపూడి బ్రహ్మయ్య, దంపతులకు జన్మించారు. వీరికి ఇద్దరు సంతానం కుమార్తె, కుమారుడు, తండ్రి చిలకలూరిపేట ఆర్టీసీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, అనిల్ను ఇంజనీరింగ్ వరకు చదివించారు. ఈసీఈ చదివే రోజుల్లో కాలేజీలోని విజ్ఞాన్ ఉత్సవ్లో తన మిత్రులతో చిన్న స్కిట్ వేయించడంతో మొదలయిన అనిల్ రంగస్థల ప్రస్థానం, సినిమాలపై మక్కువ ఉండటంతో తల్లిదండ్రులు, ఆయనను ప్రోత్సహించారు. అనిల్ దర్శకత్వం వహించిన, పటాస్, సుప్రీమ్, రాజాది గ్రేట్, ఎఫ్ 2, సరిలేరు నీకెవ్వరు, ఎఫ్ 3, భగవత్ కేసరి, సంక్రాంతికి వస్తున్నాం, సినిమాలు సూపర్ డూపర్ హిట్ అయినవి. కనీసం వంద మంది జనాభా కూడా లేని గ్రామంలో జన్మించి కృషి పట్టుదలతో రాష్ట్రపతి చేతులు మీదుగా అవార్డు అందుకునే స్థాయికి ఎదిగిన ఆయనను గ్రామస్తులు, పెరవలి రాఘవరావు, పెరవలి కోటిరావు, కరణం పట్టాభి సీతారామారావు, కరణం వెంకట కోటేశ్వరరావు, కరణం శివ, రావిపూడి బ్రహ్మయ్య, కరణం శ్రీనివాసరావు, కమ్మ పద్మారావు, జీవన్ బాబు, అనిల్ రావిపూడి అసోసియేషన్ అధ్యక్షులు కృపారావు, గ్రామస్తులు అభినందించారు.

నదీ తీర వాసులూ..అప్రమత్తం

- కలెక్టర్ వినోద్ కుమార్
- లంక గ్రామాల్లో పర్యటన

విశాలాంధ్ర - కొల్లూరు : కృష్ణా నదీ తీర వాసులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించడం అవసరమని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. బుధవారం కొల్లూరు మండలపరిధిలోని సుగ్గునలంక, చిలుమూరులంక, ఈపూరులంక, పెదలంక, చింతర్లంక, పెసర్లంక గ్రామాలలో పర్యటించిన ఆయన కృష్ణా నదికి వరద పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ పునరావాస కేంద్రాలకు తరలిరావాలన్నారు. వరద ప్రభావిత ప్రజల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో పునరావాసం కల్పించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ్రపభుత్వ యంత్రాంగానికి సహకరించాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం వరద సహాయక చర్యలను చేపట్టడంతోపాటు, గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయా గ్రామాలలోని చౌక ధరల దుకాణాలలో వరద బాధిత ప్రజలకు పంపిణీ చేయడానికి అవసరమైన నిత్యావసర సరకులు ఏమేరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించారు. తొలుత కొల్లూరులోని బాలురోన్నత పాఠశాల, ప్రవేటు పాఠశాలలైన వివేక, శ్రీచైతన్య పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా పునరావాస కేంద్రాల నిర్వాహణా విధులు కేటాయించిన అధికారులు ప్రజలకు అందించే సేవల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హెచ్చరించారు.

పునరావాస కేంద్రాలలో మంచినీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలన్నారు. ఆయన వెంట రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

యానాదుల ఆఖరి మజిలీకి స్థలం ఏదీ...?

8లో

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ

ఎస్పీ ఉమామహేశ్వర్

5లో

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక సివిల్ సప్లయి ముఠా కార్మికుల (హమాలీలు) సమస్యలు పరిష్కరించాలంటూ కార్మిక నాయకులు తాండవ రంగారావు, చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. 13 గంటల పని రద్దు చేసి 8 గంటల పని కొనసాగించాలని, దసరా బోనస్, మీఠాయిలకు రూ.8 వేలు రావాల్సి ఉండగా రూ.7200 మాత్రమే మంజూరు చేశారని, పూర్తిగా ఇవ్వటంతో పాటు యూనిఫామ్ దుస్తులను ఈ దసరాకి అందించేలా గోడౌన్ అధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రం ద్వారా డిటీ వాసు దేవరాజుని కోరారు. కార్యక్రమంలో గోడౌన్ అధ్యక్ష, కార్యదర్శులు గుడిమెట్ల ఆదాము, పి.వెంకటేశ్వర్లు, డి.నరసింహారావు, పి.కోటేశ్వరరావు, సుబ్బారావు, శ్రీనివాసరావు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

శ్రీలలితాదేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువైన ఈశ్వరీదేవి అమ్మవారు దసరా నవరాత్రుల సందర్భంగా బుధవారం శ్రీలలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఆశ్రమ అర్చకులు మణిశర్మ శ్రీ చక్ర అర్చన, అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి, సహస్ర నామార్చన చేసి దూప, దీప, నారీ ఫలాలు మహా నైవేద్యంగా సమర్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దొనకొండకు గుట్టమీదపల్లికి చెందిన అంకాల బంగారయ్య, నాగమ్మ దంపతులు 11 చీరలు సమర్పించగా, పెదన్నపాలెం వాస్తవ్యులు సాని కొమ్ము వెంకట ఆంజనేయరెడ్డి అల్పాహారం అందజేశారు. గురువారం శ్రీకాత్యాయనిగా అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు ధర్మకర్త భైరవానంద స్వామి తెలిపారు.

దేవస్థానంలో హుండీ చోరీ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని నుచ్చుపొద పంచాయతీ తిరుగలదిన్నె గ్రామంలోని శ్రీ వేద దక్షిణామూర్తి దేవస్థానంలో హుండీ దొంగతనం జరిగింది. ఇటీవల గుడి ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు హుండీలో భారీగా

విరాళాలు సమర్పించారని భావించి గుర్తు తెలియని దుండగులు హుండీలను ఎత్తుకెళ్లి సొమ్మును దోచుకొని పొలాల్లో పడవేశారు.

ఎస్ఎస్ఎన్‌లో ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -ఒంగోలు : జాతీయ సేవా పథకంలో భాగంగా స్థానిక మంగమూరు రోడ్ లోని ఎస్ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ వై సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా ఆయన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా గాంధీ శత జయంతి ఉత్సవం సందర్భంగా 1869 సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ ఆవిర్భవించిందని దీని ముఖ్య ఉద్దేశం యువత సమాజసేవ కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలు కలిగి సామాజిక బాధ్యత, జాతీయ పట్ల అవగాహన కలిగి ఉండవచ్చని ప్రసంగించారు అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తో ఎన్ ఎస్ ఎస్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి. రాజేంద్ర బాబు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుచున్న కాలుష్య కూకాలుష్య కోరల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పి. నీలిమ, ఎస్కే. నిరూప, పి రవితేజ, వైస్ ప్రిన్సిపాల్ టి. రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు ఆర్ జోసెఫ్, అధ్యాపక కేతర సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన కదిరి బాబురావు

విశాలాంధ్ర - కనిగిరి : తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కదిరి బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఉన్నారు.

యూరియా నిల్వలపై సమాచారం

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటలకు మండలంలో ఉన్న ప్రైవేటు డీలర్ల వద్ద, ప్రాథమిక సహకార సంఘాల వద్ద మరియు రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న యూరియా నిల్వల సమాచారం ఇవ్వబడుతుందని తద్వారా రైతులకు ఎక్కడెక్కడ యూరియా ఎరువు అందుబాటులో ఉంటుందనే విషయాలు తెలుస్తాయని టంగుటూరు మండల వ్యవసాయ అధికారి యుగంధర రెడ్డి తెలిపారు. 24 నాటికి మధ్యాహ్నం రెండు గంటలకు టంగుటూరు మండలంలో 28.305 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువుల నిల్వలు ఉన్నట్లు తెలిపారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పించారని, ఇందుకోసం స్వస్త్ నారి సశక్తు పరివార్ అభియాన్ ను రూపకల్పన చేసినట్లు మారెళ్ళ పిహెచ్సి వైద్యాధికారులు బి మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్ లు తెలిపారు. మండలంలోని జమ్ములమడక సచివాలయ పరిధిలోని మక్కినేని వారి పాలెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచి చావా అరుణ కుమారి బ్రహ్మయ్య ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం మాజీ ఎంపీటీసీ జంపని రమా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ డి వెంకటరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కిరణ్, దీప్తి, రత్నకుమారి, రాజేశ్వరి, ఏఎన్ఎం వి సుమతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కోలాహలం అప్పలరాజు, ఎన్ సురేష్, ఎన్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ కృపా పావని అన్నారు. బుధవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలలో యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా అధిక ధరలకు అమ్మిన, కృత్రిమ కొరత సృష్టించిన, అనధికార నిలవలను ఏర్పాటు చేసుకున్న రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు యూరియా అందించకపోతే ఎరువుల అమ్మకదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబులు, ఎరువుల దుకాణాల వ్యాపారులు పాల్గొన్నారు.

రాజధాని తరలిన డీఎస్సీ అభ్యర్థులు

విశాలాంధ్ర-పామూరు : మెగా డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులు కు నియామక పత్రాలు అందజేసేందుకు 25వ తేదీన రాష్ట్ర రాజధాని అమరావతిలోని తాడేపల్లిలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మాత్యులు చేతల మీదుగా నియామక పత్రాలు అందుకోవడానికి కడప, అనంతపురం జిల్లాల నుండి 47 బస్సుల్లో 2500 మంది వయా పామూరు, కందుకూరు, ఒంగోలు మీదుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాలలో తాడేపల్లికి తరలి వెళ్లారు. మార్గమధ్యమైన పామూరు మండలం లక్ష్మీ నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారులు బుధవారం మధ్యాహ్నం భోజనం ఏర్పాట్ల చేశారు.

'శ్రీ హర్షిని'లో ఘనంగా ఎన్ఎస్ఎస్ వేడుకలు

విశాలాంధ్ర- ఒంగోలు : జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దేను పురస్కరించుకొని శ్రీ హర్షిణి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాలలో సెప్టెంబర్ 24న కళాశాల ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గోరంట్ల రవి కుమార్, డైరెక్టర్ జి. హర్షిత్, వైస్ ప్రిన్సిపాల్ కె.సుధీర్ చక్రవర్తి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ టి.రామ పిచ్చయ్య, అధ్యాపకులు ఉమా దేవి, పవన్, సుల్తానా, సీత, అనురాధ, సిరిషలి, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృక్షారోపణ, ప్రాంగణ పరిశుభ్రత, మరియు సామాజిక బాధ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. చైర్మన్ గోరంట్ల రవి కుమార్ మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమం విద్యార్థుల సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తోంది. వైస్ ప్రిన్సిపాల్ డా కె. సుధీర్ చక్రవర్తి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనేది యువతలో సామాజిక చైతన్యం కలిగించే గొప్ప వేదిక. విద్యార్థులు ఇలాంటి ఎన్ఎస్ఎస్కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా రేపటి నాయకులుగా ఎదుగుతారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ టి.రామ పిచ్చయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు." ఈ కార్యక్రమం విద్యార్థుల సేవా దృక్పథాన్ని వెలికితీసేలా, కళాశాల గుర్తింపును పెంపొందించేలా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర - గిద్దలూరు : దొంగ ఓట్లతో అధికారంలోకి గద్దె దిగు అనే కార్యక్రమానికి మద్దతుగా గిద్దలూరులోని నటరాజ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి పగడాల రంగస్వామి టౌన్ అధ్యక్షులు మునగనూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ప్రారంభించారు. కేంద్రంలో మోదీ నాయకత్వంలోని పార్టీ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిందని

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఇన్చార్జి పడాల రంగస్వామి తెలిపారు. ప్రతి ఒక్కరు తమ హోటల్ను ఉపయోగించుకొని రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీకి మద్దతు ఇచ్చేందుకు నియోజకవర్గంలో అన్నిచోట్ల సంతకాల సేకరణ జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న దామీరెడ్డి రంగ శేఖర్ రెడ్డి, ఉప్పాల పోలయ్య, పి కేశయ్య, జి నాగ కాశయ్య, పి ప్రవీణ్ ఎస్.కె భాష ఎస్ అబ్దుల్ సెన్ భాష తదితర నాయకులు సంతకాలు చేయడం కార్యక్రమం నిర్వహించారు. పి నాగేశ్వరావు మండలఅధ్యక్షులు షేక్ జమాల్ శివ శివరామకృష్ణుడి నాగేశ్వరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిస్సాలో నవదిన వేడుకలు

విశాలాంధ్ర- ఒంగోలు : సెయింట్ థెరిస్సా నవదిన వేడుకలు బుధవారం సాయంత్రం సెయింట్ థెరిస్సా చర్చిలో రెవరెండ్ ఫాదర్ బెర్నార్డ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మోహ పాపములను చేయక, మోహ తలంపులను తలంపక, ఈ అంశంపై వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పాపాలు అన్యాయాలు ఘోరాలు ఎక్కువైపోయినయ్ అని ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉంటూ క్రీస్తు బోధనలను వింటూ మంచి మార్గాలు అనుసరించడం ద్వారా మంచి సమాజం నిర్మించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్ అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజు పాల్గొని దివ్యబలిపూజ నిర్వహించి భక్తులకు సత్ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలనగరం కమ్మ పాలెం సంఘ పెద్దలు గాలి అంజనీ కుమారి ఆధ్వర్యంలో జరిగింది.

బాలినేనిని కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-టంగుటూరు : రాష్ట్ర మాజీ మంత్రి మరియు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసులు రెడ్డిని బుధవారం జనసేన పార్టీ కొండేపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. బాలినేని కలిసిన వారిలో సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్, టంగుటూరు మండలం ప్రధాన కార్యదర్శిలు అత్యల సురేష్ బాబు, చనగర రాజేష్, పొన్నలూరు మండలం ఉపాధ్యక్షులు కర్ణ తిరుమలరెడ్డి, పొన్నలూరు మండలం నాయకులు పత్తిపాటి మాధవరావు, జరుగుమల్లి మండల కార్యదర్శి కసుకుర్తి మహర్షి, టంగుటూరు మండలం నాయకులు లింగంగుంట చంద్రవాస్, మేళం శ్రీనివాసులు, కట్టా వెంకట్రావు కొండేపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కలిశారు.

సీపీఐ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - కనిగిరి : సిపిఐ జాతీయ మహాసభలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సిపిఐ కార్యాలయాల శాఖల వద్ద పార్టీ జెండాలు ఆవిష్కరిం చాలన్న పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు మంగళవారం కనిగిరి నియోజక వర్గంలోని హనుమంతునిపాడు మండల ముప్పళ్లపాడు శాఖలో సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చండీగఢ్ నగరంలో ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు జరుగుతున్న సీపీఐ జాతీయ మహాసభల నేపథ్యంలో ముప్పళ్లపాడు శాఖ కార్యదర్శి రాచుటి రామయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని మహాసభల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజ్యం, సిద్దయ్య, వెంకటయ్య, బ్రహ్మయ్య, ధనలక్ష్మి పాల్గొన్నారు.

జనసేన ప్రశ్నించే పార్టీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నిస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఓజి సినిమాను చూసి విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అక్టోబర్ 4న ఒంగోలుకు పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కాలేదన్నారు. అఫీషియల్‌గా రెండు మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉందన్నారు.

వైభవంగా దసరా ఉత్సవాలు

అన్నపూర్ణాదేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు ... క్యూలైన్‌లో బారులు తీరన భక్త జనం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ ఇంద్రకీలాద్రి పై అంగరంగా వైభవంగా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి. మూడు రోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మను భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజామున నుండే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కెనాల్ రోడ్డు వద్ద ఉన్న వినాయకగుడి వద్ద నుంచి క్యూలైన్‌లో భక్తులు బారులు తీరారు. సెప్టెంబర్ 22వతేదీ నుంచి అక్టోబర్ 2వతేదీతో ముగియనున్నాయి. మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివస్తున్నారు. ప్రముఖులు సైతం దుర్గమ్మ దర్శనం కోసం వస్తున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర-మార్కాపురం : మండలంలోని గజ్జలకొండ సచివాలయం 2 పరిధిలోని మలపాటిపల్లి గ్రామంలో బుధవారం వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి మహిళల సంపూర్ణ ఆరోగ్యం కొరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ 'ఆరోగ్యవంతమైనమహిళా శక్తివంతమైన కుటుంబం'ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.అనంతరం వైద్యాధికారులు కిషోర్ కుమార్ రెడ్డి, సాయి చరణ్ తేజలు పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న వైద్య శిబిరాల వలన మహిళలలో వివిధ రకాలైన వ్యాధులను గురించి అవగాహన కల్పించి,వైద్య చికిత్సలు చేయడం జరుగుతుందని,వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్‌వి విజయలక్ష్మి, సిహెచ్‌ఓలు సంధ్య, అనంతరాములు, ఏఎన్‌ఎంలు హెప్సీ,అన్నమ్మ, జయలక్ష్మి, ఆశా వర్కర్లు సుబ్బమ్మ, నాసరమ్మలు పాల్గొన్నారు.

పోలేరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని గ్రామ దేవతగా పిలవబడుతున్న పోలేరమ్మ గుడిలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ సర్పంచి బెల్లం జయంతి బాబు టిడిపి సీనియర్ బెజవాడ వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థానంకు వచ్చిన భక్తులకు పోలేరమ్మ దేవస్థాన కమిటీ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశారు. పోలేరమ్మ గుడిని విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా అలంకరించారు.

15 రోజుల్లో ఆక్రమణలు తొలగించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు పొన్నూరు పురపాలక సంఘ పరిధి లోని రజక ట్యాంక్, నాగుల చెరువు, పెద్దన్న చెరువు, ఊర చెరువు, మాలపల్లి చెరువు, తుంగభద్ర కెనాల్, శ్రీ రంగపురం కాలువ పరిధిలో చెరువులను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన వారు 15 రోజుల్లోపు తొలగింపు చేయాలని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం-1965 నందలి సెక్షన్ 361(1) కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలే... న్యాయస్థానాలు కాదు

విశాలాంధ్ర-తుళ్లూరు : ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సి ంది ప్రజలేనని, న్యాయ స్థానాలు కాదని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానిం చారు. ఎంత మంది ఎమ్మెల్యేలతో ప్రతిపక్ష హోదా వస్తుందో తెలియకుండానే జగన్ ముఖ్యమంత్రి అయ్యాడని ఆయన ఎద్దేవాచేశారు. తాము గతంలో 23 మంది సభ్యులతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ నలుగురిని లాక్కున్నా ధైర్యంగా అసెంబ్లీలో ప్రజల తరపున పోరాడినట్టు గుర్తుచేశారు. జగన్ విధ్వంస రాజకీయాలతో అమరావతి అభివృద్ధి పనులు ఐదేళ్లు ఆలస్యమయ్యాయని విమర్శించారు. సీఆర్డీఏ ప్రధాన కార్యాలయ భవనంలో జరుగుతున్న విద్యుత్ పనులను మంత్రి బుధవారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. దసరా నాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భవన ప్రారంభోత్సవం జరగనుండటంతో అక్టోబర్ 2వ తేదీకి ముందు పూర్తి స్థాయిలో ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ అంతరా యం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, సీఆర్డీఏతో సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాలని సూచించారు. రైతులు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో 33 వేల ఎకరాలు ఇచ్చినా, జగన్ ఐదేళ్ల పాటు విధ్వంసం సృష్టించి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి బాధ్యతా యు తంగా అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతోందని తెలిపారు. రాష్ట్రంలో సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్ల తయారీ కూడా చేపట్టామని, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.

తేట తెలుగులో బైబిల్‌ని పద్యం చేసిన జాషువా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తేట తెలుగులో బైబిల్‌ని క్రీస్తు చరిత్రగా పద్యం చేసిన మహాకవి గుర్రం జాషువా అని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి అన్నారు. గుర్రం జాషువా 130వ జయంతి వారోత్సవాలు సందర్భంగా నగరంపాలెంలోని జాషువా విగ్రహం వద్ద గుర్రం జాషువా కళాపీఠం ఆధ్వ ర్యంలో 'క్రీస్తు చరిత్ర కండకావ్యం' పై సభ జరిగింది. ఈ సభకు గుంటూరు ఏపీపీ శుద్ధపల్లి సుకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ మతస్తులు చదివే మత గ్రంథమైన బైబిల్‌ని జన రంజకంగా పద్య ప్రక్రియ ద్వారా తెలుగు సాహిత్య లోకానికి అద్భుతంగా పరిచయం చేసిన మహా కవి అన్నారు.

ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సినీ నటుడు రఘు బాబు

-విశాలాంధ్ర, ఒంగోలు

ఏఐఎస్ఎఫ్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి గుంటూరు జిల్లా కార్యదర్శి బందారపు యశ్వంత్ రఘువీర్, జిల్లా సహాయ కార్యదర్శి అమర్నాథ్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. యూని వర్సిటీ కమిటీ ఇంచార్జ్ నాసరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ 1936లో స్థాపించబడి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చురు కుగా పాల్గొన్న తొలి విద్యార్థి సంఘ మని, అప్పటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసిన ఘనత కలిగిందని పేర్కొన్నారు. నూతన ఏఎన్‌యూ కమిటీలో ప్రధాన కార్య దర్శిగా ఎర్రగుంట్ల అఖిల్, అధ్యక్షుడిగా పందిళ్ల కృష్ణ ఆంజనేయులు ఎన్నికయ్యారు. మహిళా కన్వీనర్‌గా పూర్ణ, ఉపాధ్యక్షులుగా గణేష్, జాన్ సైదా, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్, ప్రసాద్, కోశాధికారిగా వెంకటేష్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. మొత్తం తొమ్మిది మంది నాయకులు, 20 మంది సభ్యులతో కొత్త కమిటీ ఏర్పడింది.

పంపిణీకి విత్తనాలు సిద్ధం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు చినమనగుండం గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారి బివిక్రమ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ పంట నమోదు చేసుకొని రైతులు ఎవరైనా ఉంటే ఈనెల 30వ తేదీ లోపల ఈ పంట నమోదు చేయించుకోవాలని కోరారు. టీ బిజి104 రకం మినుము విత్తనాలను రాయితీపై కేజీ 97 రూపాయలకే రైతులకు అంద జేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అంతే కాకుండా రైతు సేవ కేంద్రాల్లో ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు ఆయా గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకొని ఎరువులుసుపొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ్ మని కృష్ణ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: ఆరోగ్యం పట్ల మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. నాగంబొట్ల పాలెంలో బుధవారం స్వస్థ నారీ సస్త పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచి చిమటా సుబ్బారావు, బీసీ సంఘ నాయకుడు పిన్నిక రమేష్‌లు శిబిరాన్ని ప్రారంభించారు. కౌమార బాలికలకు, గర్భవతులకు, బాలింతలకు 158 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసారు. హెచ్ఈఓ చంద్ర శేఖర్ బాబు, పీహెచ్ఎన్ రమణమ్మ, హెచ్‌వీ సుశీల, ఎంఎల్ హెచ్‌పీలు, ఆశలు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండల కేంద్రమైన అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషక వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ విద్యార్థులందరూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, ఆధునిక జీవన విధానంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నా అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు మధురవాణి, రాధా, గౌస్య మహిళా పోలీసు ఏఎన్ఎంలో పాల్గొన్నారు.

కామాక్షి అమ్మవారిగా దర్శనం

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మూడవ రోజు శ్రీ కామాక్షి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి కమిటీ అధ్యక్షుడు వాడకట్టు రంగ సత్యనారాయణ అధ్యక్షతన వారి కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు ఆదివారం వరకు ప్రతినిత్యము పూజా కార్యక్రమంలో జరుపు తున్నారు. శ్రీ కామాక్షి దేవి అలంకారములో 12 వ హద్దు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు దేవాలయమునకు మేళ తాళాలతో వారి హద్దుల నుంచి తీసుకొని వచ్చారు. వచ్చిన వారందరికీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ స్థానములో గోత్రనామాలతో పూజా కార్యక్రమం అమ్మ వారి అభిషేక కార్యక్రమాలు జరిపించారు. విచ్చేసిన భక్తాదులకు తీర్థ ప్రసాదములు అందించారు.

దొంగలు సంచరిస్తున్నారు..జాగ్రత్త

ఎస్ఐ. టి.కిషోర్ బాబు

విశాలాంధ్ర-పామూరు : దొంగలు సంచరిస్తున్నారు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ టి కిషోర్ బాబు మండల ప్రజలను కోరారు. బుధవారం ఎస్ఐ టి కిషోర్ బాబు మాట్లాడుతూ దేవాలయాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని,, కాపులా దారులును నియమించుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. దేవాలయాల్లో హుండీ డబ్బులను లెక్కేసుకొని బ్యాంకులో జమ చేసుకోవాలి. విలువైన ఆభరణాలు భద్రపరుచు కోవాలన్నారు. అపరిచిత వ్యక్తులు సంచరించినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

అమరావతికి బయలుదేరిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : కర్నూలు జిల్లా నంద్యాల జిల్లా నుంచి అమరావతికి బయలుదేరిన ఉపాధ్యాయులకు బుధవారం మధ్యాహ్నం మండల కేంద్రమైన దోర్నాలోని హై స్కూల్, మరియు జూనియర్ కాలేజ్, మరియు బీసీ బాలుర వసతి గృహాలు నందు నూతన ఉపాధ్యాయులకు అమరావతి వెళ్తున్న సందర్భంగా మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని కల్పించారు. నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి మరియు ఇతర అధికారులు దగ్గర ఉండి వారికి భోజన సదుపాయం కల్పించారు. అనంతరం కర్నూల్ నంద్యాల నుంచి ప్రత్యేక బస్సులలో వారికి భోజనం కల్పించి అమరావతికి బయలుదేరారు. అక్కడ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకునేందుకు బయలుదేరి వెళ్లారు.

దసరా శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని మొల్ల మల్లికార్జునపురం మరియు గ్రామ దేవత పోలేరమ్మ ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మూడో రోజు అయిన మొల్ల మల్లికార్జునపురంలో ఆలయంలో ఆలయ పూజారి అశ్విని కుమార్ వేదమాత గాయత్రి స్వరూపంగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే పోలేరమ్మ గుడి నందు పూజారి సురేష్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో పూజారి ప్రసాద్ శర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి, పుష్పాలతో అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చి భక్తుల మనసులను పరవశింపజేసింది. అర్చకులు సంప్రదాయ బద్ధంగా మంత్రోచ్చారణ లతో అభిషేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అలాగే స్థానిక లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఆలయ పూజారి కొండవీటి సుదర్శనాచార్యులు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం అర్చకులు ఆశీర్వదించి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

నల్లమల అడవిలో ట్రాఫిక్ జామ్

మూడు గంటల తర్వాత ట్రాఫిక్ క్లియర్

విశాలాంధ్ర - గిద్దలూరు : భారీ క్రేన్ మలుపులు తిప్పుకోలేక రోడ్డుకు అడ్డంగా నిలబడడంతో నల్లమల్ల అడవిలో మూడు గంటల పాటు ట్రాఫిక్ జామై మూడు కిలోమీటర్లకు పైగా వాహనాలు నిలిచిపోయాయి. వివరాలకు వెళితే బెంగళూరు నుండి విజయవాడకు భారీ క్రేన్ వెళుతున్న సమయంలో మలుపుల దగ్గర క్రేన్ నిలిచిపోయింది. ఇక వెనక్కి ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో క్రేన్ ఆగిపోవడంతో మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సంచార పోలీసులు సమస్యను గుర్తించి ఉన్న అధికారులకు సమాచారం చేరవేయడంతో హుటాహుటిన వచ్చిన గిద్దలూరు మహానంది పోలీసులు రెండువైపులా ట్రాఫిక్ జామ్ తొలగించేందుకు మూడు గంటల పాటు సమయం పట్టింది. ముందస్తు గా దిగువమెట్ట, గాజులపల్లె అడవిలో వాహనాలు నిలిపివేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

బి.వి.ఎస్.ఆర్.ఇంజనీరింగ్ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర- చీమకుర్తి: చీమకుర్తిలో గల బి వి.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బెంగళూరుకు చెందిన క్యూ స్పైడర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ ఏజెన్సీ వారు విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగింది. వీరిని మూడు రౌండ్లో ఎంపిక చేయగా 20 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్టు కంపెనీ హెచ్ఆర్సీ తేజస్విని మరియు ఐశ్వర్య తెలిపారు. వీరి చేతుల మీదుగా ఎంపికైన 20 మంది విద్యార్థులకు ఆర్డర్ కాపీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,బూచేపల్లి వెంకాయమ్మ ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కాలేజ్ ప్రిన్సిపల్ ప్రతాప్ కుమార్,ఓ.ఎస్.డి. కోటిరెడ్డి,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

విశాలాంధ్ర -తాళ్లూరు: తల్లి పాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సీడీపీఓ పరిమళ అన్నారు. వితలాపురం పంచాయితీ పరిధిలో బుధవారం తల్లి పాల మాసోత్సవాలు, స్వస్థ నారీ సస్త పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి పౌష్టికాహారం ప్రాధాన్యతను, స్థానికంగా నో కాస్ట్‌లో కాస్ట్‌లో దొరికే సంవర్ధకమైన ఆహారాన్ని ఉపయోగించుకోవాలని తాళ్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, సీడీపీఓ పరిమళలు కోరారు. పౌష్టికాహార ప్రదర్శనను అంగన్ వాడీలు నిర్వహించారు. వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఇందిర, అంగన్‌వాడీ టీచర్లు పద్మజ, పుష్పలత, జి సుమలత, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ

ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పోలీసులు ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం లో మెలిగిన రోజున నేరాలను నియంత్రించవచ్చని ఎస్పీ పి ఉమామహేశ్వర్ అన్నారు. బుధవారం ఆయన పోలీస్ స్టేషన్లో సందర్శించి సిబ్బందికి తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ గ్రీవెన్స్ కొచ్చే ఫిర్యాదులను తమ పరిధి మేర సత్వరమే పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాద చూపుతూ వారు ఇచ్చే ఫిర్యాదులను విచారించి వారికి న్యాయం జరిగే విధంగా చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పంచాయితీ సిబ్బందితో కలిసి తగిన ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రూరల్ సీఐ సురేష్, ఎస్సై టి అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో వరూధిని బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరూధిని బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా పెదనంది పాడు డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తూ పదోన్నతి పై అద్దంకి ఎంపీడీవోగా బదిలీపై వచ్చినట్లు ఆమె చెప్పారు. పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీ మెంబర్లు అధికారుల సహకారంతో అద్దంకి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె చెప్పారు. నూతన ఎంపీడీవోకు అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు చెప్పారు.

104 వైద్య సేవలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని సింగరకొండపాలెం గ్రామంలో జరుగుతున్న 104 వైద్య సేవలను బుధవారం భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ 104 పల్నాడు రీజనల్ మేనేజర్ ఖలీమ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వైద్య బృందంతో వైద్య సేవల గురించి స్వస్తినారీ శ్రీసక్తి పరివార్ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ విధి విధానాల గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ హర్ష పాల్గొన్నారు.

పోషకాహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ సంతమాగులూరు ప్రాజెక్టు సీడీపీఓకు డి.సుధా ఆదేశాలు మేరకు కొమ్మాలపాడు అంగన్వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ జి.ప్రమీలా అధ్యక్షతన బుధవారం పోషకాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జ్యోత్స్న మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టాలని తెలిపారు. ఆరునెలల పాటు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. తద్వారా వారిలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎస్కే. అన్నారున్నీసా, ఎస్కే. సుభానీ బి, ఎస్కే.ఫాతిమా పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : స్థానిక శ్రీ ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లె నందు ఎన్.ఎస్.ఎస్. యూనిట్-1 ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి. రవి చంద్రకుమార్ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ వాలంటీర్లు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. తదుపరి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్. దాసు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ తమ సామాజిక సేవ ద్వారా పలువురిని ప్రభావితం చేసి వారికి కూడా ఈ సేవను అందించే అవకాశం కల్పించమని కోరారు. అనంతరం ఎన్.సి.సి. ఆఫీసర్ కె. బాలగురవయ్య మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. ద్వారా వాలంటీర్లు నాయకత్వపు లక్షణాలను నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. సీనియర్ వాలంటీర్ పి.ప్రిన్స్ అభిలాష కల్గిన విద్యార్థులందరిని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లుగా చేరమని తద్వారా సేవను కళాశాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - యద్దనపూడి : దసర శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మూడవరోజు అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పూనూరులో శ్రీ నిడానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి ఉదయం నుంచే అభిషేకాలు, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అన్ని గ్రామాలలో దేవాలయాల్లో అమ్మవారు ప్రత్యేక పూజలను అందుకు న్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయాలకు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. వంకాయలపాటి సుబ్బారావు, సాంబయ్య, శంకర్, శివయ్య, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాలినేనిని కలిసిన జనసేన నేతలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి చల్లా వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో అద్దంకి నియోజకవర్గ నేతలు మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని బుధవారం ఒంగోలులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బాలినేనికి పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి, జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన నేతలకు తెలియజేశారు. ఇదే రెండు రోజుల క్రితం పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన కల్యాణ్ ను కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనసేన సంతమాగులూరు మండల అధ్యక్షులు గాదె రామాంజనేయులు, జన సైనికులు పల్లపోతు పూర్ణచంద్రరావు, మీరావలి, తోట కృష్ణ పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్స్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - పర్చూరు : మండలం లోని తిమ్మరాజుపాలెం గ్రామం చెరువు వద్ద జల్ జీవన్ నిధులతో ఫిల్టర్ బెడ్స్ నిర్మాణానికి బుధవారం భూమి పూజ జరిగింది. ఎన్నికల హామీ మేరకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దశాబ్దాలుగా ఫిల్టర్ బెడ్స్ లేక దుర్గంధమైన నీటితో సమస్యను ఎదుర్కొంటున్న తిమ్మరాజుపాలెం గ్రామ ప్రజానీకానికి అతి పెద్ద ఊరట కలిగింది. గత ఎన్నికల సందర్భంగా గ్రామ ప్రజలు నీటితో పడుతున్న ఇబ్బందిని ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకుపోగా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అతి తక్కువ సమయంలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వటం జరిగింది. ఇచ్చిన హామీ ప్రకారం రూ.70.40 లక్షలు జల జీవన్ పథకం నిధులను ఫిల్టర్ బెడ్స్,గ్రామం మొత్తం నూతన పైప్ లైన్ నిర్మాణానికి కేటాయించటం జరిగింది. నిధులతో పనులు ప్రారంభించటానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమానూరి ఖాజాబీ, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సమక్షంలో భూమి పూజ చేయటం జరిగింది. దీర్ఘకాల నీటి సమస్యకు పరిష్కారం చూపిన ఏలూరికి గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజానీకం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోరంట్ల రామకృష్ణ, నర్రా రామయ్య, చెన్నుపాటి కృష్ణ కిషోర్ ,పంచాయతీ పాలకవర్గం, ఉన్నారు.

చేపల వేటకు వెళ్ళొద్దు: తహసీల్దార్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో గల కృష్ణానదికి ప్రకాశం బ్యారేజ్ నుండి వరదనీరు విడుదల చేసినందున పెనుమూడి గ్రామంలో గల పల్లిపాలెం కృష్ణా నది ప్రాంత ప్రజలకు కృష్ణా నదిలోకి చేపల వేటకు వెళ్లరాదని మండల తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాసిల్దారు వెంట ఇన్‌ఛార్జి ఆర్ ఐ పి. రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి అబిద్ హుస్సేన్, విఆర్ఓ రామస్వామి, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలిని నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ తిమ్మనాయుడు బుధవారం ఒక ప్రకటనలో చెప్పారు. మొత్తం 11 మంది సభ్యులతో కూడిన పాలక మండలి ని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు చెప్పారు. త్వరలో ట్రస్ట్ బోర్డు చైర్మన్గా అద్దంకి పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చుండూరి మురళి సుధాకర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

దగ్గుబాడు ఎన్ఎస్పి కాలువకు గండి

విశాలాంధ్ర - కారంచేడు : మండల పరిధిలోని దగ్గుబాడు గ్రామంలో గద్దం ధర్మారావు డ్రాప్ వద్ద ఎన్ఎస్పి కాలువ కట్టకు గండి పడింది. ఈ ఘటనలో సుమారు 50 ఎకరాల భూభాగం నీట మునిగినట్లు సమాచారం.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ఇటీవల జరిగిన మరమ్మత్తు పనుల సమయంలో ముళ్ల చెట్లు తొలగించి కాలువ రిపేర్లు చేయడంతో ఈ సమస్య తలెత్తిందని చెబుతున్నారు. గండి ఏర్పడిన వెంటనే ఎన్ఎస్పి ఏఈ, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని నీటి ప్రవాహాన్ని నిలిపివేశారు.అయితే ఈ సీజన్ ఆలస్యంగా ఉండటంతో ఇప్పటివరకు పొలాల్లో పంటలు వేయకపోవడం రైతులకు ఊరటనిచ్చింది. లేకపోతే ఎకరానికి సుమారు రూ.50,000 వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 25 । సెప్టెంబరు । 2025

104 సర్వీసెస్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని నూజిల్లపల్లి గ్రామం నందు 104 సర్వీసెస్ ను భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పల్నాడు రీజనల్ మేనేజర్ మహమ్మద్ ఖలీమ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు అక్కడ వైద్య బృందం తో 104 వైద్య సేవలు గురించి అలాగే స్వస్తి నారి శ్రీశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం గురించి తెలుసుకున్నారు అదే విధంగా 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ విధి విధానాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరీ డి ఎం నాగేశ్వరరావు ఓఈ అఖిల్ 104 సిబ్బంది పాల్గొన్నారు

రామాయణం, భారతంపై క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థులకు చిన్ననాటి నుండి రామాయణ, భారతం, భగవద్గీతల గురించి తెలియజేయాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇంకొల్లు రంగారావు అన్నారు. బుధవారం గంగాంబికా సమేత ఆనందఈశ్వర స్వామి దేవస్థానం గుల్లపల్లి లో జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవస్థాన శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు రామాయణం, మహాభారతం పై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇతిహాసాల సారాంశాన్ని విద్యార్థులకు చిన్ననాటి నుండి అధ్యయనం చేయడం ద్వారా వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రంగారావు మాస్టర్ అన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణీతగా ఆరేపల్లి యూపీ స్కూల్ ఉపాధ్యాయులు మరదాసు కోటేశ్వరరావు వ్యవహరించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన బాలబాలికలకు నగదు బహుమతిని ఇంకొల్లు రంగారావు అందించారు. ద్వితీయ, తృతీయ బహుమతి పొందిన విద్యార్థులకు దేవస్థానం కమిటీ సభ్యులైన వీరస్వామి, ఉల్లం గుంట శివరామకృష్ణ, జంపని శ్రీనివాసరావు పుస్తకాలు, పెన్నులు బహుమతిగా అందించారు.

ఉల్లికోడు నివారణకు జాగ్రత్తలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం లోని దేవి నూతల, కావూరు వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చీరాల మండల వ్యవసాయ అధికారి పి నిర్మలా దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం జ్యోతి, ఏఈఓ జి రామారావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల పిచికారీపై అవగాహన

విశాలాంధ్ర - సంతమాగులూరు : అధునాతన యాంత్రీకరణ పద్ధతిలో భాగంగా డ్రోన్ల సాయంతో పంటలకు ఎరువులు, పురుగుల మందులను పిచికారీ చేయడం ద్వారా సమయం, ఖర్చులు అదుపులోకి వస్తాయని వ్యవసాయ శాఖ మార్టూరు డివిజన్ ఏడీఏ దుర్యన్ రాజు తెలిపారు. బుధవారం ఏల్చూరులో ప్రకాశం జిల్లా ఆత్మ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో డ్రోన్లతో పొలాల్లో మందులు పిచికారి చేయడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. డ్రోన్ల టెక్నాలజీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి ద్రవజీవామృతం తయారీ గురించి రైతులకు వివరించారు. ఈ జీవామృతంతో పంటలలో సూక్ష్మ జీవులు వృద్ధి చెంది, దిగుబడులు పెరుగుతాయని చెప్పారు. సంతమాగులూరు మండల ఏవో షేక్.సైదా, గ్రామ సర్పంచ్ మందా సూరిబాబు, గ్రామ పెద్దలు బొమ్మిరెడి అప్పిరెడ్డి, నక్కా వెంకటేశ్వర్లు, వ్యవసాయ సిబ్బంది రామాంజనేయులు, అక్షరరాణి, ప్రగతి, షేక్. బాజీ, బి.అంజిరెడ్డి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ బాబు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా స్థూల ఉత్పత్తి పెంచాలి

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : స్వర్ణాంధ్ర సాధన లక్ష్యాలలో భాగంగా జిల్లా స్థూల ఉత్పత్తి పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర పి4 కి పర్ఫామెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళిక శాఖ అధికారులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లా స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం, ఆక్వారంగాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. తలసరి ఆదాయం అన్ని జిల్లాలతో పోలిస్తూ బాపట్ల జిల్లా 15వ స్థానంలో ఉండగా మూడో స్థానానికి చేరేలా అధికారులతో కృషి చేయాలన్నారు. స్థూల ఉత్పత్తి పెరగడం ద్వారానే బాపట్ల జిల్లా అభివృద్ధి బాటలో పురోగతి సాధిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా అధికారులు కష్టపడి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా 15శాతం వృద్ధిరేటు సాధించాలన్నారు. బాపట్ల జిల్లా విజన్ ప్లాన్ పక్కాగా ఉండాలని చెప్పారు. స్వర్ణాంధ్రలో నిర్దేశించిన ఐదు అంశాలలో వృద్ధి సాధనకు చక్కని ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. జిల్లా స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ, ఆక్వారంగాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయన్నారు. పాడి పరిశ్రమ, పారిశ్రామిక, నిర్మాణ రంగాలలో ఉత్పత్తి రంగం సింహభాగం పోషిస్తుందన్నారు. సేవల రంగాలలో రియల్ ఎస్టేట్ అదే స్థాయిలో ముందుకు వెళుతుందన్నారు. స్థూలంగా జి డి పి లో వ్యవసాయం అనుబంధ రంగాలు 58 శాతం వృద్ధిరేటు సాధించగా, పారిశ్రామిక రంగం 13 శాతం, మిగిలినవి సేవా రంగాల పరిధిలో అభివృద్ధి వైపు నడుస్తున్నాయన్నారు. పురోగతి సాధించే దిశగా అధికారులు చిత్త శుద్ధితో, అవగాహన పెంచుకొని పనిచేయాలని సూచించారు. సిపిఓ షాలేమ్ రాజు, ప్రణాళిక విభాగం నిపుణులు పాల్గొన్నారు.

'అక్షర-ఆంధ్ర'పై ఉపాధి సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆఫీసులో ఎంపీడీవో జ్యోతిర్మయి అధ్యక్షతన ఏపీవో బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో అక్షర-ఆంధ్రపై టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా డివిజనల్ పర్యవేక్షకుడు టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ..మండలం వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద 3 వేల మంది మహిళలు, 700 మంది పురుషులు ఉన్నారని తెలిపారు. వారిలో చాలామంది నిరక్షరాస్యులు. 2029 నాటికి వారందరికీ విద్యపై నూరుశాతం అక్షరాస్యత సాధించడానికి ఉపాధి సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాల్ పథకం ద్వారా 15-59 ఏళ్ల వయస్సు ఉన్న వారు వయోజన విద్యతో చదువుకునే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రతిరోజూ ఉదయం 7గంటలు నుంచి సాయంత్రం 8గంటల వరకు వారికి ఇష్టమైన సమయంలో చదువుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే వారి చదువుకు కావాల్సిన విద్య సామగ్రి, సాధన పత్రాలను ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధి పథకం ఈసీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో వైద్య సేవలు

జొన్నలగడ్డ విజయబాబు

విశాలాంధ్ర - వేమూరు : గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు తెలియజేశారు. బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉచిత మెడికల్ క్యాంపు ఆయన ప్రారంభించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జరీనా పర్వీన్ అధ్యక్షతన జరిగిన మెడికల్ క్యాంప్ లో ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. డాక్టర్ జరీనా పర్వీన్ మాట్లాడుతూ మహిళల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంద జనార్ధన్, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గొట్టిపాటి నరహరి ప్రసాద్, వేల్పుల రవి ప్రసాద్, బిజెపి మండల శాఖ అధ్యక్షులు వెలివెల సాంబశివరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అమృతవాణి, అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు రోగులు పాల్గొన్నారు.

మినుములో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - అద్దంకి : మినుములో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. బుధవారం మండలంలోని కలవకూరు మరియు సింగరకొండపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగం గా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మినుము లో రసం పీల్చు పురుగుల నివారణ కొరకు ఇమిడా క్లోప్రిడ్ మందును 1 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన యువనేతలు

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెం మండలానికి ఇటీవలే నియమించబడిన కొత్త ఎమ్మార్వో గీత రాణి ని నియోజకవర్గ తెలుగు యువత నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కీర్తి పూర్ణ, రాముడు, మహిళా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి, రవి యాదవ్, పులి హరికృష్ణ, ప్రత్తి పార్థసారథి, చైతన్య, వినోద్, తేజ, పేర్ల సుమన్, మణి, అనిల్ , కూటమి నాయకులు పాల్గొని నూతన ఎమ్మార్వో కి అభినందనలు తెలిపారు.

సుడిదోమ నివారణ చర్యలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వరి ప్రస్తుత పరిస్థితులలో సుడిదోమ ఆశించే అవకాశం ఎక్కువగా ఉందని మండల వ్యవసాయ అధికారి మహ్మద్ ఫరూక్ అన్నారు. బుధవారం గూడవల్లి, కనగాల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి తూము ప్రేమ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు యు. శివ సాయి తేజ, సిహెచ్ సుమ రైతులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండలంలోని సూరేపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలో ముక్తేశ్వరం పంచాయతీ ఐ టీడీపీ నాయకుడు రావులపల్లి వంశీ యాదవ్ స్థానిక టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ కార్డులు పారదర్శకత్వంతో కూడిన సరఫరా వ్యవస్థను అందిస్తాయని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రేషన్ సదుపాయాలు పొందాలన్నారు. స్థానిక టిడిపి నేతలు పుచ్చకాయల గంగయ్య రావులపల్లి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక బాధ్యతగా ఉండాలి

ఏ.కే.యూ. ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజ సేవలో భాగంగా విద్యార్థులు సామాజిక బాధ్యతను తప్పకుండా కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములై సమాజ సంక్షేమం కోసం పాటు పడాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు. ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సమావేశపు హాలులో బుధవారం జరిగిన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్.ఎస్.ఎస్ విభాగం 1969 సెప్టెంబర్ 24వ తేదీన ఏర్పాటు అయిందని, ఇది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే ఒక గొప్ప వాలంటరీ సంస్థ అని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని ఇటువంటి సంస్థ ద్వారా భారతదేశంలో వైద్య ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు,నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాలు, మొక్కల పెంపకం, పచ్చదనం - పరిశుభ్రత, జాతీయ సమైక్యత, మహిళా చైతన్యం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సేవా కార్యక్రమాలు, ప్లాస్టిక్ నిర్మూలన, నేత్రదాన శిబిరాలు వంటి కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మరొక విశిష్ట అతిథి, ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, యాంటి డ్రగ్స్, యాంటి ర్యాగింగ్ కార్యక్రమాలు చేపడుతూ సమాజ సేవలో భాగస్వాములు కావడం హర్షించదగిన విషయమని అన్నారు.ఆంధ్ర కేసరి యూనివర్సిటీ తరుపున ఈ ఎన్. ఎస్.ఎస్ సంస్థ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఏకేయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయ కర్త డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ ను అభినందించారు.ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులు సమాజ సేవ చేయాలని, దేశాభ్యుదయానికి పాటు పడాలని, నవ సమాజ నిర్మాణం కోసం సంఘ సంస్కర్తలను స్ఫూర్తిగా తీసుకొని పనిచేస్తూ, ప్రగతి పథంలో నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు, ఏకేయూ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, క్యాంపుల నిర్వహణ ద్వారా విద్యార్థులలో ఐకమత్యం పెంపొందడం తోబాటు జట్టు కృత్యాల నిర్వహణకు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. అదే విధంగా ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు సమాజం యొక్క అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం నందు ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలను ఎల్లవేళలా ప్రోత్సహిస్తూ, సహాయ సహకారాలను అందిస్తున్న విసి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ అధ్యాపక, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు తోబాటు ఎస్. ఎస్.ఎన్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసరు రాజేంద్ర ప్రసాద్, పలువురు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

బత్తాయి మొక్కలు నాటే విధానం పరిశీలన

విశాలాంధ్ర- సి ఎస్ పురం : మండలంలోని పెద్ద గోగులపల్లి గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన హార్టికల్చర్ పండ్ల తోటల పెంపకంలో భాగంగా బుధవారం రైతు శ్రీను పొలంలో నాటుతున్న బత్తాయి మొక్కలను బుధవారం ఏపీడీ భాస్కర్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుతో మాట్లాడుతూ మొక్కల నాటే విధానం, సంరక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. తోటల పెంపకంలో సాంకేతిక పద్ధతులను అనుసరించడమే కాకుండా నీటి యాజమాన్యాన్ని సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రైతులు పంటను సాగుచేసే సమయంలో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు కూలీలు పాల్గొన్నారు.

పీ4 సర్వేపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పి4 సర్వే పై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి సర్వే యొక్క ప్రాముఖ్యత గురించి వివరించాలని ఎంపీడీవో కార్యాలయ సూపరెంటెండ్ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పి 4 సర్వే పై సచివాలయ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ డిజిటల్ అసిస్టెంట్లు, అగ్రికల్ అసిస్టెంట్లు మహిళా పోలీసులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాస్టర్ ట్రైనర్లు నాగంపల్లి పంచాయతీ కార్యదర్శి తిరుపతి బి వెంకటేశ్వర్లు 4 సర్వే ఏవిధంగా చేయాలి సర్వే వల్లన ఉపయోగాలు గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు వెల్ఫేర్ డిజిటల్ అసిస్టెంట్లు గ్రామ వ్యవసాయ సహాయకులు మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రభూపాల్,ముత్తిరెడ్డి వెంకటరెడ్డిలకు సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డిని ఘనంగా వెలిగండ్ల టిడిపి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజ్ కుమార్, అక్కి వెంకట సుబ్బయ్య,మోటాటి సుబ్బారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కారంపూడి శ్రీను, మోహన్,రఘునాథ్, దప్పిలి నారాయణ,బాలకృష్ణ, ప్రతాప్, యేసు,జానీ, ఫిలిప్, వెంకటరావు, డేవిడ్, బాబు, కొర్నెలు,జాన్ వెస్లీ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో వైద్య శిబిరం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరులో బుధవారం రెండవ సచివాలయ పరిధిలో స్వస్త నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా నాగులుప్పలపాడు ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఒంగోలు మాతా శిశు వైద్యశాల డాక్టరు ప్రియాంక ప్రారంభించారు అనంతరం ప్రియాంక ,నాగులుప్పలపాడు ప్రాథమిక వైద్యశాల డాక్టరు ఒనరియెల్ లు 200 మందికి గుండె , ఇజిసి ,బిపి ,షుగర్ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందచేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ చౌరయ్య ,అంగన్ వాడీ సూపర్ వైజర్ కె ప్రమీల, అంగన్ వాడీ కార్యకర్తలు , ఆశా వర్కర్లు , నాయకులు పెంట్యాల శ్రీనివాసరావు, టేగ్ర, బాలిశెట్టి నాగేశ్వరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శిశువు ఎదుగుదలకు తోడ్పాటు ఇస్తాం

విశాలాంధ్ర - గిద్దలూరు : తల్లి వదిలేసిన నవజాత శిశువుకు మెరుగైన వైద్యం అందించి బిడ్డకు కావలసిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తామని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి జాడి శ్వేత అన్నారు. సోమవారం రాత్రి హాస్పిటల్ లో ప్రసవించిన చిన్న బిడ్డను బకెట్లో విడిచిపెట్టి వెళ్లిన సంఘటన విదితమే. ఈ సంఘటనలో నవజాతి శిశువును పోలీసులు ప్రైవేటు వైద్యశాలలో వైద్యం అందిస్తుండగా స్పందించిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి జాడి శ్వేత మాట్లాడుతూ సంఘటన దురదృష్టకరమని ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా ఉండాలని అన్నారు. ఆ చిన్న బిడ్డకు కావలసిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తామని ముందుకు వచ్చారు. వైద్యం చేస్తున్న చిన్నపిల్లల వైద్యుడు సాయి శిశువుకు కావలసిన సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు షేక్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల,మేకల, పెంపకందారుల కోసం

సామాజిక రక్షణ చట్టాన్ని తేవాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : గొర్రెల మేకల పెంపకం దారుల పై జరుగుతున్న దాడులను గొర్రెల దొంగతనాలను అరికట్టడానికి సామాజిక రక్షణ చట్టాన్ని తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం డిమాండ్ చేసింది. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ సొసైటీ అధ్యక్షులు గుద్దు రామ్మూర్తి అధ్యక్షతన సమావేశం చీమకుర్తిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీవింపీఎస్ రాష్ట్ర కార్యదర్శి హెూస్పాటి వెంకట్రావు మాట్లాడుతూ జీవాలకు అవసరమైన అన్ని మందులు ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని, సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు వేయాలని,ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు పదివేల రూపాయలు ఇవ్వాలని, ఉచిత బీమా అమలు చేయాలని,50 శాతం సబ్సిడీతో నాబార్డు ద్వారా పెంపకం దారుల రుణాలు ఇవ్వాలని, పశువైద్యశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీవింపీఎస్ జిల్లా కార్యదర్శి తోట తిరుమలరావు,పల్లాపల్లి ఆంజనేయులు, ఎం. ఆంజనేయులు,ఎం.శ్రీను, సి.హెచ్, రాఘవ,ఎం.వినోద్,ఎం. వెంకటరావు, ఎం.శ్రీను,వై. బ్రహ్మయ్య, ఆర్.సురేష్,ఆర్. రామాంజనేయులు,ఎం. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అరివేములలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర-సిఎస్ పురం : స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా మండల పరిధిలోని అరివేముల గ్రామంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ గద్దె ఏడుకొండలు మరియు డాక్టర్ పుండరీకాక్షరావు ఆధ్వర్యంలో చేపట్టారు. వైద్య శిబిరానికి హాజరైన గ్రామస్తులకు ఆయుర్వేద వైద్యులు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ రకాల వ్యాధులకు సలహాలు ఇచ్చారు. మొత్తం 101 మంది కి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ - ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడం ఎంతో అవసరమని, ప్రతిరోజూ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి పోషకాహార పదార్థాలను ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. అలాగే, యోగాసనాలు, సాధారణ వ్యాయామం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాక మానసిక ప్రశాంతతనూ కలిగిస్తాయని వివరించారు. గ్రామ సర్పంచి రాధా రుక్మిణమ్మ, పావా సాహెబ్, ఫార్మాసిస్ట్ మంజూర్ అహ్మద్, యోగా ఇన్స్ట్రక్టర్ దావూద్, కిషోర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర - గిద్దలూరు : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజాబాబును గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ రమణబాబు కలిసి గిద్దలూరు మున్సిపాలిటీ పై మాట్లాడారు. ఈ సందర్భంగా గిద్దలూరు మున్సిపాలిటీ స్వచ్ఛ మున్సిపాలిటికల్ పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రాంతాల్లో స్వచ్ఛ మున్సిపాలిటీ ఇచ్చేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని ఆయన వివరించారు. గిద్దలూరు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా పూర్తి స్వేచ్ఛనిస్తున్నామని ప్రజలకు మెరుగైన పాలన ఇచ్చేందుకు మున్సిపాలిటీ సిబ్బంది పనిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తారని అందుకు సంసిద్ధంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రమణబాబుకు తెలిపారు.

ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ భైరవేశ్వర స్వామివారి దేవస్థానం, భైరవ కోనలో బుధవారం శ్రీదేవి శరన్నవ రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు, ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించి పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో భక్తులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రేడ్-2 ఉద్యోగానికి షేక్ తిరుమెళ్ల బాజీ ఎంపిక

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షా ఫలితాలను ఇటీవల వెల్లడించింది. ఈ ఫలితాలలో సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన షేక్ తిరుమెళ్ల బాజీ అనే యువతి ఉత్తమ ప్రతిభ కనబరచింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎనాలసిస్ట్ గ్రేడ్-2 లో రాష్ట్ర స్థాయిలో ఉద్యోగానికి ఎంపికైంది. ప్రస్తుతం బాజీ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా ఆమె గ్రేడ్-2 ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల యువతి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామస్థులు పలు సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

జగన్‌ను కలిసిన మోదుగుల, చేజర్ల

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు మోదుగుల బసవ పున్నారెడ్డి,చేజెర్ల నారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి జగన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తమకి అప్పగించిన బాధ్యతలు అంకిత భావంతో శక్తి వంచన లేకుండా నేర నేరవేరుస్తామని ఆయనకి హామీ ఇచ్చారు.

పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ భరోసా కల్పించారు. వారి సమస్యల పరిష్కరానికి ఎల్లవేళల సిద్ధంగా ఉంటామని తెలిపారు.బాపట్ల జిల్లా ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే కె.శ్రీనివాసరావు మే నెల 20వ తేదీన గుండెపోటుతో మృతి చెందారు. ఈనేపథ్యంలో అయన సతీమణి సంతోష మాధురికి లక్ష రూపాయల అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్‌ను జిల్లా ఎస్పీ అందజేశారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య వచ్చిన, ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందించి సహాయం అందించడానికి పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఓ బి.సెక్షన్ సూపరింటెంట్ కే.రాధ, వెల్ఫేయిర్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్‌లు పాల్గొన్నారు.

క్లాప్ మిత్రాలకు రక్షణ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : స్వచ్ఛతా హీ సేవ ఉత్సవాల్లో భాగంగా బుధవారం చెరువు జమ్ములపాలెం గ్రామంలో క్లాప్ మిత్రాలకు రక్షణ కిట్లను బాపట్ల డివిజనల్ డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి, బాపట్ల ఎం.పి.డి.ఓ రామకృష్ణ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డి.డి.ఓ. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు పచ్చదనం,పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని ప్రజలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో వీటిని అమలు చేయడం లో ఉద్యోగులు క్రియాశీలకంగా వ్యవహరించాలని చెప్పారు. మండల సర్వేయర్ లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శి జున్ను మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

యానాదుల ఆఖరి మజిలీకి స్థలం ఏదీ...?

- ఆక్రమణలో శ్మశానం భూమి
- రోడ్డు ప్రక్క కాల్వ గట్ల మీదే అంత్యక్రియలు
- శ్మశానం ఏర్పాటు చేయాలంటూ వేడుకోలు

విశాలాంధ్ర - వేటపాలెం : పుట్టిన మనిషి అనేక కష్టాలతో జీవనాన్ని గడిపినా ఆఖరి మజిలీకి కూడా జాగా లేక నానా అవస్థలు పడుతున్నాడు. అంతిమ సంస్కారాలకు సవ్యంగా జరిపి సాగనంపేందుకు యానాదులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న స్థలం ఆక్రమణ చేసుకోవటంతో గిరిజనులు వేదన వర్ణనాతీతం. ఈ దుస్థితి వేటపాలెం మండలంలో ఏర్పాడింది. వివరాల్లో కెళితే మండలంలోని రామన్నపేట పంచాయతీ పరిధిలోని సమైక్య నగర్, ఇంద్ర కాలనీ, సర్వోదయ కాలనీలలో నివసిస్తున్న యానాది సామాజిక వర్గానికి చెందిన వానికి ఇప్పటి వరకు స్మశాన స్థలం లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం స్మశానం లేకపోవడం వలన ఈ వర్గానికి చెందినవారు రోడ్డు ప్రక్కల కాల్వ గట్టులపై అంత్యక్రియలు చేస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది .ఇది మానవతా విలువలకు విరుద్ధమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సమీపంలోనే అసైన్డ్ భూములు ఉన్నప్పటికీ, అవి కొంతమంది వ్యక్తుల అక్రమణలో ఉండటంతో ఈ సామాజిక వర్గ ప్రజలకు అంత్యక్రియలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు జారీ చేసిన ప్రభుత్వ జీవోలను అనుసరించి, ప్రతి పంచాయతీ పరిధిలో దళితవాడలు, యానాది వర్గాలకు స్మశానం ఏర్పాటు చేయడం తప్పనిసరి. అలాగే అసైన్డ్ భూములు అక్రమణలో ఉంటే, సంబంధిత తహసీల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ అధికారులు వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాల కోసం కేటాయించాలని ప్రభుత్వ మార్గదర్శకాలు స్పష్టంగా పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో రామన్నపేట పంచాయతీ పరిధిలో యానాది వర్గాల కోసం ప్రత్యేక స్మశానం ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో సామాజిక వర్గాల వారీగా స్మశానాలు ఉన్నా, యానాది వర్గానికి మాత్రమే స్థలం లేకపోవడం వివక్షతకు దారితీస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-ప్రభుత్వ జీవో ప్రకారం స్మశానం ఏర్పాటు చేయాలి

అసైన్డ్ భూములు ఎవరి వశంలో ఉన్నా, వాటిని అధికారుల ద్వారా స్వాధీనం చేసుకొని తగిన విస్తీర్ణంలో స్మశాన స్థలాన్ని సరిహద్దులు ఖరారు చేసి పంచాయతీ నిధులతో అభివృద్ధి చేయాలని, రెవెన్యూ రికార్డుల్లో ఆ స్థలాన్ని "శ్మశానం" గా నమోదు చేసి స్మశాన స్థలాలపై ఎవరూ మళ్లీ అక్రమణ చేయకుండా పంచాయతీ, రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని వారు కోరుతున్నారు."సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు ఉండాలని,జీవించి ఉన్నప్పుడు మాత్రమే కాదు, మరణం తరువాత కూడా వారికి గౌరవం కావాలని,అందుకే స్మశానం ఏర్పాటు చేయాలని వారు విన్నవిస్తున్నారు.ప్రస్తుతం ఈ సమస్యపై ప్రజల విన్నపాలను జిల్లా రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ, స్థానిక ప్రజాప్రతినిధులు సమీక్షించి, తక్షణమే ప్రభుత్వ జీవోలు ప్రకారం చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతి వర్గానికి శ్మశానం తప్పనిసరి

-ఆట్ల వెంకటనారాయణ రెడ్డి, స్థానికుడు

సమైక్య నగర్, ఇంద్ర కాలనీ, సర్వోదయ కాలనీ యానాది వర్గాల స్మశానం లేదు దగ్గరలో ప్రభుత్వ అసైన్డ్ భూమి ఆక్రమణంలో ఉంది. ప్రభుత్వ జీవోలు ప్రకారం అలాంటి భూమిని అధికారులు స్వాధీనం చేసి ప్రజా అవసరాలకు కేటాయించాలి, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి వర్గానికి శ్మశానం తప్పనిసరి.

వరద ప్రాంతాల్లో రక్షణ చర్యలు

ఎస్పీ ఉమామహేశ్వర్



విశాలాంధ్ర-కొల్లూరు : వరద ప్రభావిత ప్రాంతాలలో రక్షణ చర్యలు కట్టుదిట్టం చేయనున్నామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అన్నారు. బుధవారం కొల్లూరు మండల పరిధిలోని పెసర్లంక అరవింద వారధి వద్ద ఆయన కృష్ణా నదిలో వరద ఉధృతిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరద సమయంలో ప్రజలకు ఎటువంటి ఆపద వాటిల్లకుండా తగిన చర్యలు చేపట్టడానికి సన్నాహకంగా ఉన్నామన్నారు. వరద తీవ్రత అధికమై రహదారుల పైనుంచి వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో ప్రజలు రాకపోకలు చేయరాదని హెచ్చరించారు. కీలకమైన ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలు వరద నీటిలో ప్రయాణం చేయకుండా నిరోధించడంతోపాటు, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. వరద ముంపులో చిక్కుకున్న ప్రజలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సురక్షితంగా కాపడటానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వరదల సమయంలో ఎటువంటి ఆపద ఎదురైనా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించిన పక్షంలో వెంటనే సహాయక చర్యలు చేపడతామన్నారు.

కాలేజీలో కెరియర్ గైడెన్స్

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక బిఏఆర్ అండ్ టీఏ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి. వీరనారాయణ మాట్లాడుతూ విద్యా లక్ష్యాలను పూర్తిచేసుకుని, ఉద్యోగోన్నతిలో స్థిరపడాలని, ఆ దిశగా విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. రిటైర్డ్ ఇఫ్కో జనరల్ మేనేజర్ పి.వీరనారాయణ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. కార్యదర్శి కోమటి ఆంజనేయు లు, పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రవి కుమార్, రోటరీ సభ్యులు పాబోలు ఉదయభాస్కర్, తేళ్ల రమేష్ చంద్ర, పోలిశెట్టి చంద్రశేఖర రావు, కారుమూడి సుబ్బారెడ్డి, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముళ్ళ కంప చెట్లను తొలగించండి..

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ముళ్ళ కంప చెట్లు ఏపుగా పెరిగి ఉన్నాయి. ఆముదాలపల్లి పంచాయతీ కొమరవోలు రొయ్యల ఫ్యాక్టరీ సమీపంలో నిజాంపట్నం - రేపల్లె ప్రధాన రహదారికి అలాగే అడవులదీవి - కొత్తపాలెం ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్ళ కంప చెట్లు ఏపుగా పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి.ఈ రోడ్డు మార్గాలలో ప్రతి రోజు వందలాది మంది వాహన దారులు ప్రయాణం చేస్తూ ఉంటారు.ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి పక్కకు వెళ్లే పరిస్థితి లేదు.దీంతో వాహనదారులకు అసౌకర్యంగా మారుతుంది.ఇప్పటికే కొంత మంది వాహనదారులకు ఈ కంపచెట్లు తగిలి గాయాల పాలైన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి.గత కొద్ది రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపుల పెరిగిన ముళ్ళ కంప చెట్లను తొలగించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు..

త్వరలో సమస్యను పరిష్కరిస్తాం.....

ఈ విషయమై ఆర్.అండ్.బీ ఏఈ విద్యాసాగర్‌ను వివరణ కోరగా...ఈ నెల ఆఖరిలో కొత్త టెండర్లను పిలిపించి వచ్చే నెలలో కాంట్రాక్టర్ల చేత రహదారులకు ఇరువైపుల పెరిగిన ముళ్ళ కంప చెట్లు తొలగింపు పనులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని ఆయన తెలిపారు.